నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శనివారం | 24 ఆగస్టు 2024 | పేజీలు 8

## పెట్రేగిపోతున్న ఇసుక మాఫియా !


ఉదాసీనంగా అధికారులు - నాయకుల అండదండలతో దందా



వివరాలు 08లో

అనంతసాగరం, మేజర్‌న్యూస్ :

అధికారుల మెతక వైఖరి.. స్థానిక నేతల అండదండలు అక్రమ మట్టి ఇసుక వ్యాపారస్తులకు కాసుల వర్షం కురిపిస్తోంది. ఇదేమని ప్రశ్నిస్తే రెవెన్యూ అనుమతులు ఉన్నాయని కాసేపు, నేన ఎమ్మెల్యే మనిషిని అని మోసపు మాటలతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న వైనం.



## అస్తవ్యస్తంగా రీసర్వే !

- పాసుపుస్తకాలు, ఆడంగల్‌లో పొంతన కరువు
- సాగులో ఒకరు.. ఆన్‌లైన్‌లో మరో పేరు
- రుణాలు తిరస్కరిస్తున్న బ్యాంకు అధికారులు
- అల్లాడుతున్న రైతులు

నెల్లూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :

భూ సమస్యలు అధికంగా ఉన్నాయని.. అన్నింటిని పరిష్కరిస్తామని గత ప్రభుత్వం భూములు రీ సర్వే నిర్వహించింది. రీ సర్వే సమస్యలు పరిష్కరించకపోగా, భూ సమస్యలు మరింత పెంచింది. గతంలో 5 ఎకరాలు ఉన్నవారికి 4 ఎకరాలు చూపారు. 4 ఎకరాలు ఉన్నవారికి 5 ఎకరాలు చూపారు. రెవెన్యూ అధికారులు ఇష్టానుసారంగా సర్వే చేశారు. దీనివల్ల గ్రామాల్లో భూ వివాదాలు పెరిగిపోయాయి. ఉదాహరణకు.. ఇందుకూరుపేట మండలం కొమరిక గ్రామంలో సుమన్ రెడ్డి, అతని బంధువులు వాళ్ల పెద్దల పేరు మీదున్న భూములను కొనుగోలు చేసి.. నలుగురు వ్యక్తులు ఒక్కొక్కరు 4 ఎకరాలు కొనుగోలు చేసి.. రిజిస్ట్రేషన్, పాసుపుస్తకాలు కూడా తెచ్చుకున్నారు. ఆ భూములు సాగు చేసుకుంటున్నారు. ఇటీవల క్రాప్ లోన్ కోసం బ్యాంకుకు వెళ్లగా, ఆడంగల్ తెమ్మన్నారు. రెవెన్యూ శాఖ రికార్డులు పరిశీలించగా అందరికి ఒక్కొక్కరు పేరు మీద 10 ఎకరాలుంది. అది కూడా జాయింట్ ఎల్‌పీ మీద ఒకే  నంబర్ వేసి ఉంది. దీంతో బ్యాంకువారు తిరస్కరించారు. విడివిడిగా ఆడంగల్ తెమ్మన్నారు. రెవెన్యూ అధికారులను అడిగితే.. సర్వే చేసుకోవాలని చెప్పారు. ఆ సర్వే నెంబర్ మొత్తం ఫీజు కడితేనే చేస్తామని తెలిపారు. రీ సర్వే పేరిట అస్తవ్యస్తం చేశారు. రెవెన్యూ అధికారులు ఇష్టానుసారంగా

- మిగతా 2లో



## నష్టాల్లో బొప్పాయి రైతు !

**వాతావరణ ప్రభావంతో తగ్గిన దిగుబడి**
**పెట్టుబడులు రాక తప్పని కష్టాలు**

మెట్ట ప్రాంతమైన మర్రిపాడు మండలంలో ఎటువంటి జల వనరులు లేకపోయినప్పటికీ ప్రత్యామ్నాయ పంటగా ఆ రైతులు బొప్పాయి పంటను ఎంచుకొని సాగు చేస్తున్నారు. ఈ తరుణంలో ఆ పంటకు కూడా వాతావరణం సహకరించకపోవడంతో దిగుబడి గణనీయంగా పడిపోయింది. దీంతో పెట్టిన పెట్టుబడులు కూడా రాకపోవడంతో ఆ రైతులు విలవిల్లాడిపోతున్నారు.

మర్రిపాడు, మేజర్‌న్యూస్ :

మర్రిపాడు మండలంలోని పడమటినాయుడుపల్లి, పొంగూరు, మర్రిపాడు, నూతల, చుంచులూరు గ్రామాలలో తక్కువ నీటితో పండే బొప్పాయి పంటను రైతులు ఎంచుకున్నారు. మండలంలో సుమారు ఐదు వందల ఎకరాల్లో ఈ పంటను సాగుచేశారు. నాణ్యమైన మొక్కలు కొనుగోలు దగ్గర నుండి పెట్టుబడుల రూపంలో ఎకర మునకు రూ1.50 లక్షల వరకు పెట్టుబడి పెట్టారు. కాపుకు వచ్చే దశలో వర్షాలు లేక అధిక గాలులు వీయడంతో పూత పిందె రాలిపోయాయి. రైతులు ఖరీదైన మందులు పిచికారి చేశారు. దీని ఫలితంగా ఎకరానికి 30 నుండి 40 టన్నుల దిగుబడి రావాల్సి ఉండగా, కేవలం 4 నుండి 4 టన్నుల దిగుబడి వచ్చింది. దిగుబడి తగ్గి ధరలు క్షీణించాయి. బొప్పాయి పంట అధికంగా వస్తే ధర ఉండకపోవడం, పంట దిగుబడి తగ్గినప్పుడు ధర ఉండడంతో రైతులు అప్పుల బాధ నుండి కోలుకోలేకపోతున్నారు. గత సంవత్సరం ముందు టన్ను బొప్పాయి కాయలు

- మిగతా 2లో

కావలి అభివృద్ధికి పరితపిస్తున్న వ్యక్తి

## ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

వివరాలు 03లో




గ్రామాభివృద్ధితోనే

## రాష్ట్రాభివృద్ధి



8 లో

గ్రామాల సమగ్రాభివృద్ధి కోసమే

## గ్రామసభలు



2 లో

- ఒకేరోజు జిల్లాలోని 722 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించాం
- గ్రామసభల్లో ప్రజలు తెలిపిన సమస్యల పరిష్కారానికి చర్యలు
- జిల్లా కలెక్టర్ ఆనంద్

గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామసభలు నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ తెలిపారు.

సూర్య 18 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
పత్రికా రంగంలో ప్రత్యేకతను చాటుకుంటూ...
ప్రజాభిమానం పొందుతున్న ఆంధ్రుల అభిమాన పత్రిక
నేటి దిన పత్రిక సూర్య కు
18వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
ఉప్పల విజయ్ కుమార్ - మాజీ సర్పంచ్, టిడిపి సీనియర్ నాయకులు.
సి.హెచ్.పెంచలయ్య - సర్పంచ్ - సోమశిల
కె.రామిరెడ్డి - టిడిపి నాయకులు, సోమశిల.
ఎస్.పెంచలయ్య - మాజీ డీలర్, సోమశిల

సూర్య 18 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
పత్రికా రంగంలో ప్రత్యేకతను చాటుకుంటూ... ప్రజాభిమానం
పొందుతున్న ఆంధ్రుల అభిమాన పత్రిక నేటి దిన పత్రిక సూర్య కు
18వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
సోమశిల గ్రామ ప్రజలకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు...
షేక్ మహబూబ్ బాష ఉపసర్పంచ్ - సోమశిల.
జి.రాధ - SMS చైర్మన్, జడ్‌పిహైస్కూల్, సోమశిల.
పి.సంపూర్ణ - SMS వైస్ చైర్మన్.
సత్యాల తిరుపాలు - ఫీల్డ్ అసిస్టెంట్, పి.కె.పాడు.
బి.సుబ్బరాయుడు - ఫీల్డ్ అసిస్టెంట్, సోమశిల.

# 28 నుంచి పొగాకు బ్యారన్ల రిజిస్ట్రేషన్ల రెన్యువల్స్

**వేలం నిర్వహణ అధికారి రాజశేఖర్**



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని మర్రిపాడు మండలం డీసిపల్లి పొగాకు బోర్డు పరిధిలోని పొగాకు బ్యారన్లు రిజిస్ట్రేషన్ రెన్యువల్స్ 2024-25 పంట కాలానికి గాను ఈ నెల 28వ తేదీ నుండి ప్రారంభమవుతాయని పొగాకు బోర్డు వేలం నిర్వహణా ధికారి జి.రాజశేఖర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలియచేశారు. 2024-25 పంట కాలానికి ఒక బ్యారనుకు దక్షిణ ప్రాంత తేలిక నేలలకు 3.37 హెక్టర్లు, 4275 కిలోల పొగాకు పండించడానికి అనుమతించారని, ఇది గత పంట కాలనికన్న 625 కిలోలు అధికం అని తెలియచేశా రు. ఆంధ్రప్రదేశ్‌లో 167 మిలియన్ కిలోలు పొగాకు ను పండించడానికి అనుమతించారని, ఇది గత పంట కాలా నికన్నా 25 మిలియన్ కిలోలు అధికమని తెలియచేశారు. బ్యారన్ రిజిస్ట్రేషన్ రెన్యువల్ ఎటువంటి అపరాధ రుసుం లేకుండా అక్టోబర్ 23వ తేదీ వరకు, రూ.100 అపరాధ రుసుంతో నవంబర్ 7వ తేదీ వరకు, రూ.400 అపరాధ రుసుంతో నవంబర్ 20వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేయబడునని తెలియచేశారు. రైతులు పొగాకు బోర్డు అనుమతించిన పరిమితి వరకే పొగాకును పండించవలనని, అధికంగా పొగాకు పండించడం వలన డిమాండ్ తగ్గిపోయి సరైన గిట్టుబాటు ధరలు వచ్చే అవకాశం ఉండదని తెలియజేశారు. గత మూడు సంవత్సరాలుగా ప్రపంచ దేశాలలో పొగాకు తగ్గడం వలన భారతదేశం పొగాకుకు డిమాండ్ పెరిగిందని, కాని వచ్చే పంట కాలంలో అన్ని దేశాలలో పొగాకు పంట పెరిగే అవకాశం చాలా ఎక్కువగా ఉందని తెలియజేశారు. బ్యారన్లు, పొలాలు అధిక ధరలకు కౌలుకు తీసుకోవడం వలన చాలా నష్టపోయే అవకాశం ఉందని తెలియజేశారు. రైతులు పొగాకు పంటను తగ్గించి ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలని తెలిపారు.

# విశ్వనాథరావుపేట పంచాయతీలోని గ్రామసభలో పాల్గొన్న అళహరి సుధాకర్

**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయితీలో సర్పంచ్ మంజుల అధ్యక్షతన ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇంచార్జీ అళహరి సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న ఆధునిక జీవ నశైలిలో నిర్లక్ష్యానికి గురవుతున్న గ్రామ పంచాయ తీల అభివృద్ధి కోసం గ్రామ స్వరాజ్యం కోసం బాటలు వేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచనలకు అనుగుణంగా అడుగులు వేద్దామని, గ్రామ సభలు నిర్వహించడం అనేది ఒక బాధ్యతగా భావించి గ్రామంలోని మహి ళలు, పురుషులు ప్రతీ ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయినందుకు వారిని అభినందించారు. మన ఊరు, మన సమస్య, సమస్యల పరిష్కార మార్గాలను అన్వేషించే దిశగా నిర్వహి స్తోన్న గ్రామ సభల్లో గ్రామస్తులు అంతా పాల్గొని మన గ్రామ అభివృద్ధి కోసం ఎలాంటి చర్యలు తీసుకోవాలి, ఎటువంటి ప్రణాళికలతో గ్రామాన్ని ముందుకు నడిపించవచ్చని పరస్పరం చర్చించు కునే అవకాశం గ్రామ సభల్లో ఉంటుందని తెలిపారు. మన గ్రామంలోని గ్రామస్తులు అంతా ఈ కార్యక్రమంలో పాల్గొని గ్రామ సభలను విజయవంతం చేశారని, నాయకుడు అంటే కేవలం పనులు చేయించడం మాత్రమే కాదు వారు కూడా ప్రజాక్షేత్రంలోకి అడుగు పెట్టి ప్రజలతో మమేకమై పనులు చేసే వారిని నిజమైన నాయకులు అంటా రన్నారు. అలాంటి నిజమైన నాయకత్వా నికి అర్థం చెప్పే విధంగా గ్రామాల్లోని సమస్యల పరిష్కా రం కోసం, గ్రామాల అభివృద్ధి కోసం గ్రామ సభలకు హాజరై ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలుస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలిపారు. సగటు పౌరుల ప్రధాన కనీస అవసరాలైన మంచినీరు, సాగునీరు, రహదా రులు, పరిశుభ్రత, విద్యుత్తు, మురికి నీటి సరఫరా కు సంబంధించిన సమస్యలను చక్కదిద్దుకుందా మని, దేశ చరిత్రలోనే ప్రప్రథమంగా అంకురార్పణ అవుతున్న 13,326 గ్రామ సభల్లో భాగంగా మన గ్రామంలోని ప్రధాన సమస్యలను పరిష్కరించుకుం దామని, మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల్లో భాగంగా ఏపీలో రూ.4,500 కోట్ల నిధులతో, 87 రకాల పనులను చేపట్టనున్నారు. దీని ద్వారా మొత్తం 9 కోట్ల పని దినాలు, 54 లక్షల కుటుంబా లకు ఉపాధి కల్పించనున్నారు. మన సమస్యల శాశ్వత పరిష్కారాలకు ప్రణాళికలు అమలు చేస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు అండగా నిలుద్దామన్నారు. సంపదను సృష్టించే వనరులు, చేతి వృత్తులు, చిన్న తరహా పరిశ్రమలకు చేయూతనిద్దాం అని తెలిపారు. కార్యక్రమంలో మాలేపాటి నాగేశ్వర రావు, టిడిపి బోగోలు మండల అధ్యక్షులు, ఎంపీటీసీ సుందర్రాజు, జనసేన నాయకులు గోపిశెట్టి వేణు, ఐటీ కో ఆర్డినేటర్ పసుపులేటి బాలు, బెల్లంకొండ మస్తాన్, అగస్టిన్, వెంకయ్య శ్రీను, సచివాలయ సెక్రటరీ మహబూబ్ బాషా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.




# అప్పారావుపాలెంలో గ్రామసభ



ఆత్మకూరు, మేజర్‌న్యూస్ : ఆత్మకూరు మండలం అప్పారావుపాలెంలో శుక్రవారం గ్రామ సభ నిర్వ హించారు. ఈ గ్రామ సభలో పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు. ఈ సభకు గ్రామ సర్పంచ్ సోమ కుమారి, ఎన్ఆర్‌జిఎస్ - ఏపిఆర్ఓ ఎం.శిరీష , ఏఈ - పిఆర్ ఖాదర్ మస్తాన్, కార్యదర్శి ఆనంద్, తెలుగుదేశం సీనియర్ నాయకులు కిలారి సుబ్రహ్మణ్యం నాయుడు, పయ్యావుల ప్రభాకర్ నాయుడు, మల్లికర్జున్ నాయుడు, చంద్ర, నావినేని పెంచల్ నాయుడు, పెమ్మసాని రమేష్ నాయుడు, గ్రామ సచివాలయ అధికారులు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# టంగుటూరి ప్రకాశం పంతులు అందరికీ ఆదర్శం : ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులుగారి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా నెల్లూరు నగరంలోని మార్కెట్ ప్రాంతంలో ఉన్న టంగుటూ రి ప్రకాశం పంతులు విగ్రహానికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, టీడీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డితో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. అటు స్వాతంత్ర్య సంగ్రామంలోనూ, ఇటు ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధన లోనూ ప్రకాశం పంతులు కీలక పాత్ర పోషించా రని గుర్తు చేసుకున్నారు. ప్రజా సేవకు జీవితాన్ని అంకితం చేసిన ప్రకాశం పంతులు జీవితం భావి తరాలకు ఆదర్శం కావాలన్నారు. తిరుపతిలోని ప్రతిష్టాత్మక శ్రీవెంకటేశ్వర విశ్వ విద్యాలయానికి పునాదులు వేసింది ప్రకాశం పంతులనని, నాడు కాటన్ దొర హయాంలో కృష్ణా నదిపై విజయవాడ వద్ద నిర్మించిన బ్యారేజ్ శిథిలావస్థకు చేరుకుంటే దానిని పునర్ నిర్మించి కృష్ణా జిల్లా రైతులను ఆదు కున్న మహానుభావులు ప్రకాశం పంతులేనన్నారు. కార్యక్రమంలో మాజీ మేయర్ భానుశ్రీ, రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ ఇన్చార్జ్ కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నష్టాల్లో బొప్పాయి రైతు !

*(మొదటి పేజీ తరువాయి)*

రూ.45 వేల రూపాయలు ధర పలికింది. ఈ ఏడాది అను కున్నంత ధరలు లేవు. వర్షాలు లేక ప్రతికూల వాతావరణంతో కాసిన కాయలు సైజు పెరగకముందే కింద రాలిపోతున్నాయి. రాలిన బొప్పా యి కాయలను తక్కువ ధరలకు కొనుగోలు చేశారు. దీంతో పెట్టిన పెట్టుబడులు కూడా రాలేదని రైతులు వాపోతున్నారు. బొప్పాయి పంట వచ్చిన తర్వాత వ్యాపారులు దళారులు ఒకటి కావడం వల్ల రైతుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. గిట్టుబాటు ధరలు లేక ప్రతి ఏడా ది రైతులు అప్పుల్లో కూరుకు పోతున్నారు. ఈ ఏడాది పంట దిగుబడి తక్కువగా ఉన్న అనుగుణంగా ధర పెరగాలి కానీ పతనమైంది. ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వ్యాపారస్తులు దళారులు కుమ్మక్కై ధరలు తగ్గిం చడంతో రైతులు నష్టపోతున్నారు. వీరిపై అధికారులు దృష్టి సారించడం లేదని రైతుల ఆరోపణ. తుఫానుకు దెబ్బతిన్న ఇప్పటికీ ప్రభుత్వం నుండి ఎటువంటి పరిహారంఅందలేదని వాపోతున్నారు. చేసేది లేక రైతులు ఆత్మహత్యలే శరణ్యమంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బొప్పాయికి గిట్టుబాటు ధర కల్పించాలి. దీంతో మళ్లీ సంవత్సరం వ్యవసాయం చేయాలంటే భయపడుతున్నారు. ప్రభుత్వం ఉద్యాన పంటలకు రుణాలు ఇస్తామని చెబుతున్నా రైతులకు ఎటువంటి ప్రోత్సాహకాలు అందలేదు. ప్రభుత్వం రైతులకు రుణాలు అందజేసి ఆదుకోవాలని కోరుతున్నారు.

# అస్తవ్యస్తంగా రీ సర్వే

*(మొదటి పేజీ తరువాయి)*



హద్దులు మార్చేసి.. ఒకరి భూమలను ఒకరికి ఆన్‌లైన్ లో ఎక్కించేశారు. ఏదైనా అవసరం అయి.. పాస్ పుస్త కాలు, రికార్డులు చూసుకున్న వారికి ఇవి తెలుస్తున్నాయి. కానీ ఇవన్నీ చెక్ చేసుకోని వాళ్ల భూములు ఎవరి పేరు మీద కూడా ఉన్నాయో కూడా తెలియని పరిస్థితి. రెవెన్యూ అధికారులు దగ్గరికి వెళ్తే, సరిగా సమాధానం కూడా చెప్పడం లేదు. త్వరలో మళ్లీ రీ సర్వే చేస్తాం. అప్పుడు చూస్తామని సమాధానం ఇస్తున్నారు. దీంతో రైతులు గ్రీవెన్స్ దేకు పరుగులు తీస్తున్నారు. పాస్ పుస్తకాల్లో ఒక రకంగా.. అడంగల్‌లో ఒక రకంగా ఉన్నాయి. కొన్ని చోట్ల అయితే అసలు భూమి మీద వేరే వాళ్ళు ఉండడం విశేషం. బాధితులు కలెక్టర్, ఆర్డీఓ కార్యాలయాలకు కాళ్లరిగేలా తిరుగుతున్నారు. స్థానిక వీఆర్వోలు, తహశీల్దార్ కార్యాలయాల్లో సమా ధానం కూడా చెప్పడం లేదు. రీ సర్వే నిర్వహించి గ్రామసభలు పెట్టి వివరాలు చెప్పి.. అభ్యంతరాలు స్వీకరించాల్సిన అధికారులు కార్యాల యాలకే పరిమిత మయ్యారు. జిల్లావ్యాప్తంగా మళ్లీ రీ సర్వే నిర్వహించి సమస్యలకు పురస్కారం చూపించాల్సి ఉంది.

# భక్తులకు అసౌకర్యం కలిగిస్తున్న మందుబాబులు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కొండ బిట్రగుంట దేవ స్థానం ప్రాంగణంలోని అతిథి గృహంలో గురువారం ఓ స్థానికుడు పూటుగా మద్యం సేవించి మద్యం మత్తులో వీరంగం సృష్టించాడు. దూరప్రాంతాల నుండి దేవాలయానికి వచ్చు భక్తుల కోసం ఏర్పాటు చేసిన అతిథి గృహాలలో మత్తులో వీరంగ ప్రశ్నించాడు. గదులను శుభ్ర పరిచేందుకు వెళ్లిన ఆలయ సిబ్బందిపై బూతుల దండకంతో విరుచుకు పడ్డాడు. నా ఇష్టం నన్ను అడగటానికి మీరెవరు అంటూ బెదిరింపులకు పాల్పడ్డాడు. ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం పరిసరాలలో మద్యం సేవించి ఆలయాలకు వచ్చు భక్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని భక్తులు వాపోయారు. భక్తిశ్రద్ధలతో ఆలయాలకు విచ్చేయు భక్తులకు ఇలాంటి మద్యం సేవించే వారితో పెద్ద తలనొప్పిగా మారిందని భక్తులు వాపో యారు. ఇదిలా ఉండగా దేవాలయ చుట్టుపక్కల ప్రాంతాలలో బెల్టు షాపులు కూడా కొందరు నిర్వహిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి పరిసర గ్రామాలలో మద్యం అమ్మకా లు జరగకుండా చూడాలని భక్తులు ప్రజలు కోరుతున్నారు.

# గ్రామాల సమగ్రాభివృద్ధి కోసమే గ్రామసభలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామసభలు నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ తెలిపారు. శుక్రవారం ఆత్మకూరు మండలం నువ్వూరుపాడు గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి పలు సమస్యలపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ.. గ్రామసభల పర్యవేక్షణకు జిల్లాలోని 38 మండలాలకు ప్రత్యేకాధికారులను నియమించామని, మండలస్థాయిలో ఎంపీడీవో, అధికారులు గ్రామసభల్లో పాల్గొనేలా ఆదేశాలిచ్చినట్లు కలెక్టర్ చెప్పారు. జిల్లాలోని 722 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి, ప్రజల నుంచి సమస్యలు తెలుసుకున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామాన్ని కూడా స్వర్ణ గ్రామంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో గ్రామంలోని వ్యక్తుల వ్యక్తిగత అవసరాలు, గ్రామ అవసరాలు, ఉపాధి హామీ పనుల అమలు మొదలైన అంశాల ప్రాతిపదికన గ్రామసభలు నిర్వహించినట్లు చెప్పారు. మంచినీటి కుళాయిల ఏర్పాటు, మరుగుదొడ్లు, అంతర్గత రోడ్లు, గ్రామాలు-పట్టణాల మధ్య అనుసంధాన రోడ్లు, వ్యర్థాల నియంత్రణ, వాటర్ ట్యాంకుల ఏర్పాటు మొదలైన గ్రామ కనీస అవసరాలు తీర్చడంతో పాటు గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్నాయో.. గ్రామసభల్లో గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. గ్రామాల్లో ప్రజలకు ఎంతో ఉపయోగపడే పథకం ఉపాధి హామీ పథకం అని, రోజుకు జిల్లాలో లక్ష మందికి పని కల్పించాలని లక్ష్యం నిర్దేశించగా, 50 నుంచి 60 వేల మందికి అధికారులు పని కల్పిస్తున్నట్లు చెప్పారు. అక్టోబర్ నుంచి ఫిబ్రవరి నెలల్లో వరికోత పనులు వుండడంతో ఆ సమయంలో ఉపాధి పనులు పెద్దగా అవసరం లేదని, ఆగస్టు నుంచి సెప్టెంబర్ వరకు ఎటువంటి పనులు ఉండవు కాబట్టి.. ఉపాధి హామీ పనులు పేదలకు అవసరం అవుతాయని, ఈ నెలల్లో ఎక్కువ పనిదినాలు కల్పించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్ కూడా నిర్వహిస్తామని కలెక్టర్ చెప్పారు. ఎండ వేడిమి దృష్ట్యా ప్రతిరోజూ ఉదయం 5 గంటల నుంచి 6 గంటల మధ్యలో ఉపాధి పనులకు వచ్చి ఉదయం 10 నుంచి 11 గంటల్లోగా పని ముగించుకుని వెళ్లాలని కలెక్టర్ సూచించారు. పని మధ్యలో గంట గంటకు నీళ్లు తాగాలన్నారు. ఏదైనా ఇబ్బంది అయితే ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉండి ప్రథమ చికిత్స అందిస్తారని కలెక్టర్ చెప్పారు. గ్రామంలో ఎలాంటి పనులు చేపట్టాలి, ఏయే పనులు అవసరమో గుర్తించి ఉపాధి హామీ పథకం కింద మొదలుపెట్టనున్నట్లు చెప్పారు. ఉపాధిహామీ పథకంలో వేజ్ ఎంప్లాయ్‌మెంటు, మెటీరియల్ కాంపోనెంట్ పెంచడమే తమ ప్రధాన లక్ష్యంగా కలెక్టర్ చెప్పారు.

**గ్రామస్థులతో కలెక్టర్ ముఖాముఖి :**

గ్రామసభలో కలెక్టర్ నువ్వూరుపాడు గ్రామస్తులతో ముఖాముఖిగా మాట్లాడారు. గ్రామసభ అంటే గ్రామస్తులు మాట్లాడాలని కలెక్టర్ సూచించడంతో గ్రామస్థులందరూ తమ సమస్యలను విన్నవించారు. గ్రామంలో పైప్‌లైన్ డ్యామేజ్ అవడం వల్ల నీరు కలుషితం అవుతున్నాయని, చెరువు నీరు వచ్చే సప్లయ్ ఛానల్ పూడిక తొలగించాలని, శ్మశానంకు వెళ్లే దారి బాగు చేయించాలని, కొత్త పింఛన్లు మంజూరు చేయాలని, గ్రామంలో చెడిపోయిన బోర్లు బాగు చేయించాలని, ఎస్‌టి కాలనీకి తాగునీరు అందించాలని గ్రామస్థులు కోరారు. భూముల రీసర్వే వల్ల గ్రామాల రైతుల మధ్య విభేదాలు, తగాదాలు వస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామస్తులతో మాట్లాడుతూ.. శ్మశానానికి దారి ఉపాధిహామీ,జడ్పీ నిధులతో వేయిస్తామని, ఆక్రమణలు ఉంటే సర్వే చేసి ఆక్రమణలు తొలగిస్తామన్నారు. జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి 2025 నాటికి మంచినీటి కొళాయి ఏర్పాటు చేసి ప్రతి వ్యక్తికి 155 లీటర్ల మంచినీటిని అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా కలెక్టర్ చెప్పారు. గ్రామస్థాయి అధికారులకు గ్రామంలోని సమస్యలు తెలిసి వుండాలన్నారు. గ్రామాల స్వయం సమృద్ధికి గ్రామస్థులు కూడా సహకారం అందించాలని కోరారు. పలువురు మహిళలు, పురుషులు తమ సమస్యలను కలెక్టరు దృష్టికి తీసుకొచ్చారు. గ్రామసభ ప్రారంభానికి ముందు స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్రరాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కలెక్టర్ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. గ్రామసభలో ఎంపిపి కేతా వేణుగోపాల్‌రెడ్డి, జడ్పీ సిఇవో కన్నమనాయుడు, ఇన్‌చార్జి ఆర్డీవో ప్రేమ్‌కుమార్, సర్పంచ్ దొరసానమ్మ, నువ్వూరుపాడు, అశ్వనిపురం, పాత జంగాలపల్లి గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడి కృషితో విద్యార్థి బడిలోకి



**మర్రిపాడు, మేజర్‌న్యూస్:** మర్రిపాడు మండలంలోని చుంచులూరు ఉన్నత పాఠశాలలో గల డ్రాప్ ఔట్ విద్యార్థులపై ఆ పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టారు. ఇందులో భాగంగా పడమటి నాయుడుపల్లి గిరిజన కాలనీలోని డ్రాప్‌అవుట్ విద్యార్థులను అనేక పర్యాయాలు కలిసినా.. ఫలితం లేకపోయేసరికి, పాఠశాల ఉపాధ్యాయులు శివశంకర్ ప్రత్యేక శ్రద్ధ కనబరిచి నేరుగా వారు గొర్రెలు కాచే ప్రాంతానికి వెళ్ళి, వారి తల్లిదండ్రులకు నచ్చజెప్పి ఆ విద్యార్థిని పాఠశాలకు రప్పించి కావలసిన విద్యా సామాగ్రి అందించారు. బడి బయట విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి పాఠశాలకు రప్పించిన శివశంకర్‌ను పాఠశాల సిబ్బంది, పేరెంట్స్ కమిటీ, గ్రామస్తులు అభినందించారు.

**అనుమానాస్పద స్థితిలో బైక్ దగ్ధం**

**నివ్వెర పోయిన చుంచులూరు ప్రజలు**

# కాల్చేశారా.. కాలిపోయిందా..?



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని చుంచులూరు సచివాలయం వద్ద శుక్రవారం ఓ మోటార్ సైకిల్ దగ్ధమై గ్రామస్తులకు కనిపించింది. ఈ మోటార్ సైకిల్‌ను కాల్చేశారా.. లేక కాలిపోయిందా.. అనే అనుమానం పలు విధాలకు తావిస్తోంది. ఒక్కసారిగా మోటార్ సైకిల్ దగ్ధమై గ్రామస్తులకు కనిపించడంతో నివ్వెరపోక తప్పలేదు. బాధితులు గ్రామస్తులు కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. అనంతసాగరం మండలంలోని గోగలపల్లి గ్రామస్తుడైన చుక్క విజయ్ కుమార్ శుక్రవారం ఉదయం దాదాపుగా 9 గంటల సమయంలో ఏపీ26 బీటీ 0806 నెంబరు గల మోటార్ సైకిల్‌ను చుంచులూరు సచివాలయ పరిధిలో పార్కింగ్ చేసి మరో బైక్‌లో గోపవరం మండలంలోని రాజుపాలెం గ్రామంలో తను సాగు చేస్తున్న పొలంలోకి కాపలా నిమిత్తం వెళ్ళాడు. తను తిరిగి వచ్చే సమయానికి తను పార్కింగ్ చేసిన బైక్ తగలబడి ఉంది. గతంలో ఎన్నోసార్లు ఇదే ప్లేస్‌లో బైకు పెట్టి తన పొలం దగ్గరకు వెళ్లడం జరిగింది. కానీ ఈ విధంగా ఎప్పుడూ జరగలేదని బాధితుడు విలపిస్తున్నాడు. బైక్ తగలబడినప్పుడు పెద్దగా ఎండ ఉష్ణోగ్రత కూడా లేదన్నాడు. బైకు కాలుతున్నప్పుడు ఆ మంటలు చూసి కొంతమంది యువకులు హుటాహుటిగా అక్కడికి చేరుకొని ఆ మంటలను ఆర్పడం జరిగింది. కానీ అప్పటికే మోటార్ సైకిల్ తగలబడిపోయింది. ఈ ద్విచక్ర వాహనం తగలబడడానికి నిజమైన కారణాలు ఎవ్వరికి అంతు చిక్కడం లేదు. అనుమాన స్థితిలో తగలబడిన ద్విచక్ర వాహనంపై సంబంధిత అధికారులు విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని ద్విచక్ర వాహనదారుడు కోరుతున్నాడు.

**కావలి అభివృద్ధికి పరితపిస్తున్న వ్యక్తి**

# ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి అభివృద్ధి కోసం నిరంతరం పరితపిస్తున్న వ్యక్తి కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి అని ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు బొలినేని రామారావు తెలిపారు. శనివారం కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డితో కలిసి కావలి పట్టణంలోని 100 అడుగుల ఎత్తులో జాతీయ జెండా, ఐ లవ్ మై కావలి ఐకాన్ ప్రదేశాన్ని తిలకించారు. మహనీయుల చిత్రపటాలు గత ఎమ్మెల్యే చిత్రపటాలను చూసి అద్భుతం అని కొనియాడారు. అధ్వానంగా ఉన్న ముసునూరు రోడ్డు పనులు చేపట్టి అందరి ప్రశంసలు అందుకున్న క్రిష్ణారెడ్డి భవిష్యత్తులో మరెన్నో అద్భుతాలు సృష్టిస్తాడని, కావలిని కనక పట్టణం చేస్తాడని మాజీ ఎమ్మెల్యే తెలిపారు.

## గ్రామ సభల్లో పనులు గుర్తింపు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని 12 పంచాయితి పరిధిలో శుక్రవారం గ్రామ సభలు నిర్వహించారు. ఉదయం ఆరు పంచాయతీల్లో మధ్యాహ్నం ఆరు పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో సభలు నిర్వహించారు. ఆయా పంచాయతీ పరిధిలో ప్రాధాన్యత క్రమంలో అవసరమైన పనులను గుర్తించారు. మండల ప్రత్యేకాధికారి బిసి కార్పోరేషన్ ఈడి నిర్మాలాదేవి వింజమూరు కాటేపల్లి గ్రామ సభల్లో పాల్గొనడంతో పాటు మండలంలో జరిగిన అన్ని గ్రామసభలను పర్యవేక్షించారు. వింజమూరు గ్రామసభలో రోడ్లు, మురుగు కాలువలు, షెడ్స్ ఇంకుడు గుంతలు వంటి పనులను గుర్తించారు. గ్రామసభల్లో ఎంపిడివో రాజేష్‌బాబు, ఎంఈవో మధుసూదన్ రెడ్డి, ఏపీఎం కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులపై గ్రామసభలు



**అనుమసముద్రంపేట మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలంలోని అన్ని పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేపట్టేందుకు గాను శుక్రవారం గ్రామ సభలను నిర్వహించారు ఎంపీడీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండలంలోని 19 పంచాయితీలలో నోడల్ అధికారుల పర్యవేక్షణలో పంచాయతీ కార్యదర్శులు గ్రామసభలను నిర్వహించారు ఈ సందర్భంగా 2024 - 25 ఏడాదికి గాను గ్రామాల్లో ఉపాధి హామీ ద్వారా చేపట్టాల్సిన పనులను గ్రామసభలో గుర్తించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన ఉపాధి హామీ ప్రత్యేక గ్రామసభ లలో భాగంగా కావలి యదవల్లి గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ ముప్పురి ధనమ్మ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డి రవిశంకర్, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా తెలుగు యువత మాజీ అధ్యక్షులు ఏలూరు మాల్యాద్రి నాయుడు మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి గురించి గ్రామంలో చేపట్టవలసిన పనులు ప్రజలకు, రైతులకు ఉపయోగపడే విధంగా పనులను గుర్తించినట్లు తెలిపారు.

సూర్య 18 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
పత్రికా రంగంలో ప్రత్యేకతను చాటుకుంటూ... ప్రజాభిమానం పొందుతున్న ఆంధ్రుల అభిమాన పత్రిక నేటి దిన పత్రిక సూర్య కు 18వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...

అహ్మద్ బాషా H.M., MPPS స్కూల్
రాళ్ళచెలిక గ్రామం, సంగం మండలం.



# మన గ్రామం మన సాధికారత

## బిజెపి రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి

**నెల్లూరు (సిటీ), మేజర్ న్యూస్ :** గ్రామసభ,ఊటుకూరు, కోవూరు నియోజకవర్గం. జనసేన నాయకులు గునుకుల కిషోర్ గ్రామ సర్పంచ్ వెంకట శేషమ్మ,బిజెపి మండల ప్రెసిడెంట్ నాగేంద్ర,గంట విజయశ్రీ రాష్ట్ర కార్యదర్శి కందికట్టు రాజేశ్వరమ్మ, తో కలిసి పాల్గొనడం జరిగింది. మన పంచాయతీ మన సాధికారత అనే అంటూ ఒకేసారి పండుగ వాతావరణంలో 13,326 గ్రామాల్లో ఒకేసారి గ్రామ సభలు నిర్వహించి గ్రామ అభివృద్ధికి రు.4,500 కోట్ల రూపాయలు మంజూరు చేసిన మన గౌరవ ఉపముఖ్యమంత్రివర్యులు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు పవన్ కళ్యాణ్ ఆలోచనల తో 9 కోట్ల పని దినాలతో, 87 రకాల పనులకు 54 లక్షల కుటుంబాలకు దీని ద్వారా లబ్ధి అంది మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తో గ్రామ అభివృద్ధి సాదించగలం. గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలు వాటి అభివృద్ధి సాధించగలిగినప్పుడే దేశం సమగ్ర అభివృద్ధి జరుగుతుంది.గడిచిన ఐదు సంవత్సరాలలో గ్రామ నిధులు దారులు మళ్లించి గ్రామాల అభివృద్ధికి అడ్డుగా నిలిచిన వైఎస్ఆర్సిపి విధానాన్ని గ్రామ సభల తో పలు సమస్యల పరిష్కారానికి ఒక మంచి చక్కటి వేదిక కాగలదనిపించింది.

# దివ్యాంగునికి ఆధార్ కార్డు మంజూరు.



**ఉదయగిరి మేజర్ న్యూస్ :** పట్టణంలోని సినిమాహాలు వీధికి చెందిన షేక్ ఖాజా వలి అనే దివ్యాంగునికి తహసీల్దారు ఎం. సుభద్ర శుక్రవారం ఆధార్ కార్డు మంజూరు చేసేలా చర్యలు చేపట్టారు. గత కొన్నేళ్లుగా ఖాజావలి ఒంటరిగా జీవిస్తున్నాడు. గత ఆరు నెలల క్రితం కుక్కకాటుకు గురై అతను వైద్యం చేయించుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో కాలు తొలగించారు. దీంతో పింఛన్ కు దరఖాస్తు చేసుకొనేందుకు ఆధార్ లేక అవస్థలు పడుతు ఉ0డేవాడు. సమాచారం తెలుసుకున్న తహసీల్దారు వీఆర్వోలతో కలిసి కార్యాలయ ఆవరణలో ఉన్న ఖాజావలి వద్దకు చేరుకొని వివరాలు సేకరించారు. అనంతరం స్థానిక బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో ఉన్న ఆధార్ నమోదు కేంద్రంలో అతనికి ఆధార్ నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సందానీ, వీఆర్వోలు జాఫర్, వెంకటేశ్వర్లు, అంజాద్ తదితరులు పాల్గొన్నారు.

# డీలర్ల సమావేశం

**ఉదయగిరి మేజర్ న్యూస్ :** స్థానిక తహసీల్దారు కార్యాలయంలో శు క్రవారం మండలంలోని చౌక దుకాణాల డీలర్లతో తహసీల్దారు ఎం.సుభద్ర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సకాలంలో డీడీలు చెల్లించి వినియోగదారులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలని సూచించారు. దుకాణాల. నిర్వహణలో ఏలాంటి అక్రమాలకు పాల్పడినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

# కలువాయి చెరువు గేట్ల సమస్య గురించి సీఎంకు వినతి పత్రం పై త్వరిత గతిన స్పందించిన అధికారులు



**కలువాయ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇటీవల సోమశిలకు వచ్చిన సందర్భంలో కలువాయి చెరువు గేట్ల సమస్య గురించి సీఎంకు కలువాయి జనసేన అధ్యక్షులు మనోహర్ అర్జీ ఇచ్చారు. వెంటనే స్పందించిన అధికారులు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మండల చెరువు ట్రస్ట్ గేట్లను పరిశీలించి దానికి తగిన రిపేర్లు త్వరలో చేయిస్తామని హామీ ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో కలువాయి మండలం జనసేన అధ్యక్షులు శ్రీ పెరంకొండ మనోహర్ అలాగే కలవాయి మండలం జనసేన నాయకులు హరిప్రసాద్ మాలే, నాగయ్య శ్రీరామ్, సుసర్ల హరి, నరేష్, సురేష్ జన సైనికులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

## ఎంపీడీవో గోపి

**సంఘం మేజర్ న్యూస్ :** జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం లో భాగంగా ఈ రోజు సంగం మండలంలోని అన్ని గ్రామ పంచాయితీ లలో నిర్వహించబడిన గ్రామ సభల యందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి గోపి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం యొక్క ఆవశ్యకతను,అది ఏ విధంగా గ్రామీణ జీవనోపాధి కి ఉపయోగపడుతుందో వివరించడం జరిగినది. అదే విధంగా మండల కేంద్రం అయిన సంగం గ్రామ సచివాలయం నందు నిర్వహించిన గ్రామ సభలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ఉపాధిహామీ పథకం లో చేపట్టడగిన పనుల వివరాలను ఉపాధి కూలీలకు మరియు గ్రామసభకు హాజరు అయిన వారికి మండల ఎంపిడిఓ గోపి వివరించడం జరిగినది. మరియు సంఘం లోనే నేలయపాలెం గ్రామం నందు కూడా గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నీలాయపాలెం పంచాయతీ కార్యదర్శి శరత్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం దాని ఆవశ్యకత ప్రజలకు పని కల్పించాలి అని ఒక ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని ప్రజలకు వివరించి వారి నుంచి సలహాలు స్వీకరించి ప్రజల ఆమోదయోగ్యంతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు . కార్యక్రమంలో జనసేన మండల నాయకులు మావిళ్ళ ఆనందరావు, నీలాయపాలెం సర్పంచ్ వెంకయ్య నాయుడు, మరియు అధికారులు నాయకులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పనులపై గ్రామాల్లో గ్రామసభలు

**జలదంకి, మేజర్ న్యూస్ :** అడిగిన వారి అందరికీ ఉపాధి పనులు గ్రామాల్లో కల్పించేందుకు ప్రభుత్వం శుక్రవారం అన్ని గ్రామ పంచాయతీల్లోగ్రామ సభలను నిర్వహించింది.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను ఈ గ్రామ సభల్లో గుర్తించి ప్రజల ఆమోదం మేరకు పనులు నిర్వహించుకోవడం జరుగుతుందని. ఇంచార్జ్ ఎంపీడీవో చంద్రశేఖరి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శుక్రవారం మండలంలోని 17 పంచాయతీలలో నోడల్ అధికారి పర్యవేక్షణలోపంచాయతీ సెక్రటరీ సభలను నిర్వహించడం జరిగిందన్నారు. ఆయా గ్రామాల్లో ఉపాధి పనుల కోసం ప్రజలు వినతి పత్రాలు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉదయం 11 గంటలకు కొన్ని గ్రామాలు మధ్యాహ్నం రెండు గంటలకు మరికొన్నిచోట్ల ఈ గ్రామ సభలను నిర్వహించామన్నారు. ఈ గ్రామ సభలలో కూలీల అర్హతలు హక్కులపై అవగాహన కల్పించామన్నారు. అలాగే ఇప్పటివరకు మంజూరైన పనుల పురోగతిని వివరించడం జరిగిందన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా 2024-25 సంవత్సరానికి సంబంధించికొత్తగా చేయబోయే పనులకు పనులకు రైతుల నుంచి ఆమోదం తీసుకోవడం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల నోడల్ అధికారులు,పంచాయతీ సెక్రటరీలు,ఫీల్డ్ అసిస్టెంట్లు,సర్పంచులు, ఉపాధి హామీ కూలీలు,రైతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎంపీపీ గోచిపాతలవెంకటరమణయ్య,టిడిపి మండల అధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి,పూనూరు భాస్కర్ రెడ్డి,వంటేరు జై చంద్రారెడ్డి,కంచర్ల వినోద్ నాయుడు,కూరపాటి మాలకొండ రెడ్డి, నాయకులుమొనగాలతిరుమలరెడ్డి,పూనూరురామకృష్ణారెడ్డకోర్స్ పార్టీ మాదేవ్ రెడ్డి, దగ్గు మాటి మాల్యాద్రి,కె. అప్పలనాయుడు,చిత్తా వత్తిన మస్తాన్ రెడ్డి, గంట అశోక్, కాసు చెంచు నాయుడు, నక్క మాధవరావు, పాల్గొన్నారు.

# టంగుటూరికి ఘన నివాళులు



**ఉదయగిరి మేజర్ న్యూస్ :** మ్మడి రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశంపంతులు 152వ జయంతి సందర్భంగా శు క్రవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు ఎం.సుభద్ర, సిబ్బంది, డీలర్లు ఆయన చి త్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అలాగే మేకపాటి గౌతంరెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జీ.కృష్ణారెడ్డి టంగుటూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీటీ చెన్నకృష్ణ సీనియర్ అసిస్టెంట్ సందానీ, ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం ఆఫీసర్ రమేష్, ప్రొఫెసర్లు నారాయణస్వామి, కిషన్ తే జ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రస భసాగా గ్రామసభలు.

## - పలుచోట్ల వాగ్వివాదాలు.

## - టిడిపి, వైఎస్ఆర్సిపి నాయకులు మధ్య తోపులాట.

**విడవలూరు మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా నిర్వహించిన గ్రామసభలు కొన్నిచోట్ల రసాభసా గా మారాయి. పలుచోట్ల తోపులాట చేసుకోగా మరికొన్ని చోట్ల టిడిపి వైసిపి నాయకులు మధ్య వాగ్వాదం జరిగింది. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనుల్లో భాగంగా ఏర్పాటుచేసిన గ్రామసభలులో టిడిపి వైసిపి నాయకులు ఆధిపత్య పోరు స్పష్టంగా కనిపించింది. మండలంలోని దండిగుంట గ్రామంలో స్థానిక సర్పంచ్ బెల్లంకొండ సుప్రజాను ఆహ్వానిం చకుండానే గ్రామ సభలను ఏర్పాటు చేయడంతో ఆమె అధికారులపై ధ్వజమెత్తింది. ఎంపీడీవో పక్షపాత ధోరణి గా వ్యవహరిస్తున్నారని అధికార టిడిపి నాయకులకు వత్తాసు పలుకుతున్నారని కనీసం ప్రజాప్రతినిధులు కూడా ఆహ్వానించకుండా గ్రామ సభలు నిర్వహించడం దారుణమని అన్నారు. దండిగుంటలో జరుగుతున్న గ్రామ సభకు టిడిపి నాయకులు హాజరై గత రెండు సంవత్సరాలుగా గ్రామంలో అభివృద్ధి జరగలేదని ప్రశ్నించారు. దీంతో స్థానిక వైసిపి మద్దతుదారులుగా గెలిచిన సర్పంచ్ సుప్రజ మాట్లాడుతూ పంచాయతీలలో నిధులు లేనప్పటికీ తమ సొంత నిధులతో పంచాయతీ అభివృద్ధికి తోడ్పడ్డామని పేర్కొంది. దీంతో టిడిపి వైసిపి నాయకులు మధ్య తీవ్రస్థాయిలో వాగ్వివాదం చోటుచేసుకుంది . ఇది ఒకానొక దశలో పరిస్థితి చేయదాటిపోయి ఒకరు ఒకరు తోపులాటకు దిగారు. అలాగే చౌక చర్ల గ్రామంలో సరిగా అభివృద్ధి జరగలేదని స్థానికులు నిలదీశారు. వరుణ్ గ్రామంలో అధికారులు సరిగా పాల్గొనకపోవడంతో స్థానిక టిడిపి నాయకులు అధికారులు లేనటువంటి ఇలాంటి గ్రామ సభలను నిర్వహించడం ఎందుకని ప్రశ్నిస్తూ గ్రామ సభ నుంచి వెళ్లిపోయారు. అంతేకాకుండా పలుచోట్ల గ్రామసభలు రసా భసా గా మారడంతో అధికారులు సైతం ఏమి చేయలేక మౌనం వహించారు. అలాగే మండలంలోని పార్లపల్లి, విడవలూరు, అన్నారెడ్డిపాలెం, అలగానిపాడు , ముదివర్తి ఊటుకూరు , పెదపాలెం రామతీర్థం, రామచంద్రాపురం, వావిళ్ళ, గాదెల దిన్నె, దంపూరు తదితర గ్రామాలలో సభలను ఏర్పాటు చేసి స్థానిక సమస్యలు గుర్తించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు వినోద్, సురేందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, మల్లికార్జునరావు, శ్రీను, స్వాతి, సుప్రజ, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.







## ఇది ప్రజా ప్రభుత్వం.
# గ్రామాలకు పూర్వవైభవం.

**నెల్లూరు రూరల్ (మేజర్ న్యూస్ ):** నేడు నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కాకుపల్లి గ్రామ సభలో పాల్గొన్న నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మరియు కాకుపల్లి గ్రామ సర్పంచ్ కోసూరు సుభాషిణి. సర్పంచులు పేరుకే కానీ ఒక్క రూపాయి నిధులు ఇవ్వకుండా సర్పంచుల వ్యవస్థను నిర్వీర్యం చేసిన ఘనత గత వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానిదే. నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ గ్రామ సభలు. గ్రామాలకు పూర్వవైభవం తెచ్చేందుకు మంచి ఉద్దేశంతో గ్రామ సభలు నిర్వహిస్తున్నారు. నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి. పంచాయితీలలోని నిధులను పక్కదారి పట్టించిన ఘనత వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానిదే. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రామాల్లో బ్లీచింగ్ చల్లేందుకు కూడా డబ్బులు లేవు.

టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. కాకుపల్లి గ్రామానికి మినరల్ వాటర్ ప్లాంట్ ను మంజూరు చేసినదానికి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. పై కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాల్మన్, టిడిపి నాయకులు కోసూరు కేశవులు, ఈశ్వరయ్య, శివకుమార్, రాజగోపాల్ రెడ్డి, మహిధర్ రెడ్డి, వెంకటరత్నం, వేణు, మోహన్ రావు, నారాయణ, శ్రీనయ్య, మస్తానయ్య, బుజ్జమ్మ, సూర్యం, నిరంజన్, బి.శ్రీను, సురేంద్ర, రాము, ఎం.శివ, మనోహర్, శ్రీహరి, రవి, హరి, మల్లి, తదితరులు పాల్గొన్నారు.






## పల్లెల్లో అభివృద్ధి జాతర మొదలైంది

**వెంకటాచలం మేజర్ న్యూస్ :** పనుల్లో పారదర్శకత కోసమే గ్రామసభలు అవినీతి అక్రమాలను ఉపేక్షించబోమని స్పష్టం చేసిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మనుబోలు మండలం పిడూరు, వెంకటాచలం మండలం కురిచెర్లపాడు గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో పాల్గొన్న సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి గత ఐదేళ్లలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనుల వివరాలను వెల్లడించమంటే నీళ్లు నమిలిన ఉద్యోగులు, సిబ్బంది. పనులు చేయకుండానే నిధులు స్వాహా చేయడం దురదృష్టకరమని సోమిరెడ్డి ఆవేదన ఇక మీదట ఉపేక్షించబోమని, చేసే ప్రతి పని ప్రజలకు తెలియాల్సిందేనని తేల్చిచెప్పిన సోమిరెడ్డి ఈ ఏడాది రాష్ట్రంలో జాతీయ ఉపాధి హామీ పథకం పనుల కోసం ప్రభుత్వం సుమారు రూ.4500 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడి పంచాయతీలకు 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులు రూ.990 కోట్లు, ఇంటింటికీ కుళాయి పథకానికి జలజీవన్ మిషన్ కింద రూ.500 కోట్లు విడుదల చేయబోతున్నారు. జనరంజక పాలనకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టడం శుభపరిణామం. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.







## విఎస్‌యూలో
# జాతీయ అంతరిక్ష దినోత్సవం..

**వెంకటాచలం మేజర్ న్యూస్ :**

చంద్రయాన్-3 మిషన్ విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా 2024 ఆగస్టు 23న నెల్లూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం దాని క్యాంపస్‌లోని సర్ సివి రామన్ సెమినార్ హాల్‌లో జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని నిర్వహించింది.విక్రమ సింహపురి యూనివర్సిటీ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు, అనుబంధ కళాశాలల విద్యార్థులు సమావేశానికి హాజరయ్యారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన ఎస్.ఆర్.ఎం సమూహ సంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, నేషనల్ అట్మాస్ఫియరిక్ రీసెర్చ్ లాబొరేటరీ మాజీ డైరెక్టర్ ఆచార్య డి. నారాయణరావు ప్రసంగించారు. ముఖ్యంగా స్పేస్ సైన్స్ యొక్క ప్రాముఖ్యత మరియు అప్లికేషన్ల గురించి ప్రస్తావించారు. వీఎస్ యూలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ గ్రీన్ ఎనర్జీ, విక్రమ్ శాట్ ఏర్పాటు చేయాలన్నారు. విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం గౌరవ ఉపకులపతి ఆచార్య ఎస్.విజయ భాస్కర్ రావు ముఖ్యఅతిథిగా హాజరై సమాజాభివృద్ధికి అవసరమైన అన్ని రకాల శాస్త్ర సాంకేతిక రంగాల్లో పరిశోధనలు, అభివృద్ధి దిశగా యువకులను చైతన్యపరిచే ప్రసంగం చేశారు. విద్యార్థులు వైజ్ఞానిక రంగంలో పరిశోధనలపై మక్కువ పెంచుకోవాలని సూచించారు. విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత గౌరవ అతిథిగా విచ్చేసి సమాజాభివృద్ధికి సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రముఖ్యతను ప్రస్తావించారు. “చంద్రుడిని తాకేటప్పుడు జీవితాలను తాకడంబీ ఇండియన్ స్పేస్ సాగా” అనే అంశంపై 20-08-2024న డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజిక్స్, వి.ఎస్.యు ద్వారా నిర్వహించబడిన ఉపన్యాసం, వ్యాసరచన, పోస్టర్ మేకింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులందరికీ అతిథులు బహుమతులు పంపిణీ చేశారు. అనంతరం ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు గారి జయంతిని పురస్కరించుకుని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్ విజయభాస్కర రావు, నేషనల్ అట్మాస్ఫియరిక్ రీసెర్చ్ లాబొరేటరీ మాజీ డైరెక్టర్ మరియు ఎస్.ఆర్.ఎం సంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆచార్య డి.నారాయణరావు, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం ద్వారా టంగుటూరి ప్రకాశం పంతులు గారి సేవలను, దేశానికి చేసిన అమూల్యమైన కృషిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత, కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్. విజయ, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం

**రాపూరు మేజర్ న్యూస్:** జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం లో భాగంగా ఈ రోజు మండలంలోని అన్ని గ్రామ పంచాయితీ లలో నిర్వహించబడిన గ్రామ సభల యందు అధికారులు ఉపాధి హామీ పథకం యొక్క ఆవశ్యకతను,అది ఏ విధంగా గ్రామీణ జీవనోపాధి కి ఉపయోగపడుతుందో వివరించడం జరిగినది అదే విధంగా మండల కేంద్రం అయిన రాపూరు గ్రామ సచివాలయం నందు నిర్వహించిన గ్రామ సభలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ఉపాధిహామీ పథకం లో చేపట్టడగిన పనుల వివరాలను ఉపాధి కూలీలకు మరియు గ్రామసభకు హాజరు అయిన వారికి మండల ఇన్చార్జి ఎంపిడిఓ ఏడుకొండలు వివరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు రెడ్డి మరియు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## మల్లూరు లో 50 పనులు గుర్తింపు.
### సర్పంచ్ దువ్వూరు విజయ్ కుమార్ రెడ్డి.



**ముత్తుకూరు, ఆగస్టు 23 (మేజర్ న్యూస్) :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా వచ్చే ఆర్థిక సంవత్సరానికి మల్లూరు గ్రామపంచాయతీలో 50 పనులను చేపట్టేందుకు గుర్తించడం జరిగిందని స్థానిక సర్పంచ్ దువ్వూరు విజయ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మల్లూరు గ్రామ సచివాలయంలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పై కొత్త పనులు గుర్తింపు ,ప్రణాళిక ఏర్పాటు చేసుకోవడం అంశంపై గ్రామ సభ జరిగింది. స్థానిక పార్టీ నాయకులు హరి ప్రసాద్ రెడ్డి, హేమంత్ కుమార్ రెడ్డి, గ్రామస్థులు అనిల్, నవీన్ తో పాటు గ్రామ సచివాలయం డిడిఓ మల్లికార్జున్, సచివాలయం సిబ్బంది హాజరయ్యారు. బంగారు బంగారు సర్పంచ్ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో పై కూలీలకు అవగాహన కల్పించారు. ఈ పథకంలో జాబ్ కార్డు పొంది కూలి పని చేసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు అవకాశం కల్పించినట్లు సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీల్లో గ్రామసభలు

**ఉదయగిరి మేజర్ న్యూస్ :** మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో శుక్రవారం అధికారులు ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామసభల్లో పంచాయతీల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలతోపాటు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. అలాగే 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉపాధి పనులను గుర్తించి ప్రతిపాదనలు తయారు చేశారు. మండలంలోని గంగిరెడ్డిపల్లి గ్రామంలో జరిగిన గ్రామసభలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి పాల్గొన్నారు. పంచాయతీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నాలుగు అంశాలపై గ్రామసభలను నిర్వహిస్తుందన్నారు. ఈ సందర్భంగా ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణను ఉపాధి నిధ లతో చదును చేయించాలని వినతిపత్రం అందజేశారు. అలాగే ఎంపీడీవో ఈశ్వరమ్మతోపాటు ప్రత్యేకాధికారులు వారికి కేటాయించిన పంచాయతీ ల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ బయ న్న, సర్పంచ్ వరలక్ష్మి, నాయకులు ఓబులరెడ్డి, శ్రీరాములు తుమ్మల కిరణ్, గడ్డం నాయుడు తదితరులు పాల్గొన్నారు.



### గ్రామాలకు నీళ్ల లేకుండా

# ఉంటే మీరేం చేస్తున్నారు.

### సర్పంచ్‌తో అధికార పార్టీ వాగ్వాదం.

**ముత్తుకూరు ,ఆగస్టు 23( మేజర్ న్యూస్) :** సర్పంచ్ రాజకుమార్ తో అధికార పార్టీ నాయకులు నీళ్ళు సరఫరా విషయంపై వాగ్వాదం వేసుకున్నారు. ఈ సంఘటన శుక్రవారం పిడతా పోలూరు గ్రామ సచివాలయం వద్ద జరిగింది. ఈ వాగ్వాదానికి జాతీయ గ్రామీణ ఉపాధి పథకం గ్రామసభ వేదిక అయింది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు గుర్తించడం, ప్రణాళికను చేసుకోవడంపై జరిగిన గ్రామసభకు సర్పంచ్ అధ్యక్షత వహించగా అధికారులు హాజరయ్యారు. గ్రామ సభ




ముగిసిన అనంతరం అధికారి పార్టీ నాయకులు దండు శ్రీనివాసులు, కోటారెడ్డి, సురేష్ రెడ్డి, పేట మహేష్ లు పంచాయతీ పాలకవర్గంతో మాట్లాడారు. సీతారెడ్డి తోపు గ్రామానికి నెల రోజులుగా మంచినీళ్లు సరఫరా లేకపోతే సర్పంచ్ కు తెలియజేశామని అయినా కూడా చివరకు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కొత్త బోర్లు వేశామని టిడిపి నాయకులు దండు సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. పంచాయతీ కి చెప్పకుండా బోర్లు వేస్తే సంతకం ఎలా పెడతామని సర్పంచ్ అన్నారు. పంచాయతీకి చెప్పే పనులు చేశామని టిడిపి నాయకులు ఎదురు దాడికి దిగినారు. దీంతో గందరగోళం వాతావరణం నెలకొన్నది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## వైద్యులు ఏపదవిలో ఉన్న ప్రజల ప్రాణరక్షణకే కృషి చేస్తారు

**నెల్లూరు (వైద్యం) మేజర్ న్యూస్ :** వైద్యులు ఏపదవిలో ఉన్న ప్రజల ప్రాణ రక్షణకే కృషి చేస్తారని పి.హెచ్.పి అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శాఖవరపు వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం, పొగతోటలో డాక్టర్ కృష్ణమూర్తికి జి.జి.హెచ్ లో అసోసియేట్ ప్రొఫెసర్ గా ప్రమోషన్ వచ్చిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డా.కృష్ణమూర్తి ఏపదవిలో ఉన్న ప్రజలకు అందుబాటులో ఉన్నాడని, సామాన్య ప్రజలకు అత్యంతత ఉన్నతమైన సేవలు అందిస్తున్నాడని ఆయన కొనియాడారు. బడుగు, బలహీన వర్గాలకు ఏసమస్య వచ్చినా ప్రభుత్వ ఆసుపత్రిలో సలహా, సహకారాలు అందించడంలో డా.కృష్ణమూర్తి ముందుంటున్నాడన్నారు. విద్యార్థులకు విద్యాబోధన చేయడంతో పాటు సామాన్యులకు వైద్య సేవలు అందించడంలో డా.కృష్ణమూర్తి అందుబాటులో ఉన్నాడని ఆయన అన్నారు. వైద్యులకు రిటర్మెంట్ పదవి ఉన్నంత ప్రాధాన్యత ఉండదని. వైద్య సేవలు అందించడమే వారి కర్తవ్యంగా భావిస్తారని అన్నారు. ఈ సందర్భంగా డా. కృష్ణమూర్తిని శాలువా, పూల మొక్కతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీ.హెచ్.పీ గౌరవాధ్యక్షులు అనుముల జయ ప్రకాష్, నరసాపురం ప్రసాద్, దేవరకొండ శ్రీనివాసులు పాల్గొన్నారు.



## జె.బి కళాశాల లో జాతీయ అంతరిక్ష దినోత్సవ కార్యక్రమం.

**కావలి మేజర్ న్యూస్ :** కావలి పట్టణ జవహర్ భారతి డిగ్రీ కళాశాల కావలిలో జాతీయ అంతరిక్ష దినోత్సవ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల భౌతిక శాస్త్ర అధ్యాపకుడు డా.సి.వి. సుబ్బారావు మాట్లాడుతూ, ఆగస్టు 23 న చంద్రయాన్-3 యొక్క విక్రమ్ లాండర్ సేఫ్ గా మరియు సాఫ్ట్ గా చంద్రుని యొక్క దక్షిణ ధ్రువంలో ల్యాండ్ అయిన సందర్భంగా ఆగస్ట్ 23ను జాతీయ అంతరిక్ష దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడుతూ, చంద్రుని యొక్క దక్షిణ ధృవం మీద ప్రజ్ఞాన్ రోవర్ చేరుకొనుట ద్వారా అంతర్జాతీయ స్థాయిలో మన భారతదేశం విజయవంతంగా ప్రదర్శించిన దేశాలలో మొదటి స్థానంలో ఉన్నదని, అంతరిక్ష పరిశోధనలో మన నెల్లూరు జిల్లాలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ మన రాష్టానికి మరియు దేశానికే గర్వకారణమని తెలియజేశారు. ఇదేవిధంగా స్టెమ్ ( సైన్స్ టెక్నాలజీ ఇంజనీరింగ్ అండ్ మ్యాథమెటిక్స్) వంటి సబ్జెక్ట్స్ లో యువతి,యువకులందరూ ఆలోచనలను,నైపుణ్యాలను పెంపొందించుకొనడం ద్వారా దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని తెలిపారు. జాతీయ అంతరిక్ష దినోత్సవం యొక్క ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల భౌతిక శాస్త్ర అధ్యాపకుడు డా.సి.వెంకటేశ్వర్లు స్పేస్ డే యొక్క లోగో మరియు స్లొగన్స్ ను పలికించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని,విద్యార్థు పాల్గొన్నారు.

## మోటార్ బైక్ పైనుంచి జారిపడి ఉపాధ్యారాయులికి తీవ్ర గాయలు

**ఉదయగిరి మేజర్ న్యూస్ :** మండలంలోని శకునాలపల్లి గ్రామ సమీపంలో మోటార్ బైక్ పైనుంచి జారి పడి ఓ ఉపాధ్యాయురాలికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం చోటుచేసుకొంది. వివరాల మేరకు... పుల్లాయపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు ఎం.ఆదిలక్ష్మి పాఠశాల ముగిసిన అనంతరం స్వ గ్రామమైన కడప జిల్లా రసాయిపేటకు వెళ్లేందుకు మోటార్ బైక్ పై యర్రబల్లిగడ్డ సెంటర్కు వస్తుంది. ఈ తరుణం లో శకునాపల్లి గ్రామ సమీపంలో ఉన్న చప్టా వద్దకు రాగానే ఆదిలక్ష్మి బైక పై నుంచి ఒక్కసారిగా జారి కిందపడడంతో తలకు తీవ్ర గాయామైంది. గమనించిన తోటి ఉపాధ్యాయులు వెంటనే 108 వాహనానికి సమాచారం అందించి చికిత్స నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం నెల్లూరు తరలించారు.

## ఆటో, మోటార్ బైక్ ఢీ: మహిళకు గాయాలు

**ఉదయగిరి మేజర్ న్యూస్ :** మండలంలోని సున్నవారిచింతల గ్రామ సమీపంలో ఆటో, మోటార్ బై క్ ఢీకొని ఓ మహిళకు గాయాలైన సంఘటన శుక్రవారం చోటుచేసుకొంది. వివరాల మేరకు.. గుడినరవ గ్రామానికి చెందిన బక్కా సుజాత మోటార్ బైక్ పై ఉదయగిరి నుంచి స్వగ్రామానికి వెళుతుండగా, గండిపాళెం నుంచి దుత లూరు మండలం వెంకటంపేట గ్రామానికి వెళుతున్న ఆటో ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో సుజాతకు తల, శరీరంపై గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.



## ఘనంగా టంగుటూరి ప్రకాశం పంతులు గారి జయంతి ఉత్సవాలు

**కలువాయి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ జూనియర్ కళాశాల కుల్లూరు నందు ఆంధ్ర రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు గారి జయంతి కార్యక్రమాలను కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

కార్యక్రమం ప్రారంభిస్తూ ముందుగా టంగుటూరి ప్రకాశం పంతులుగారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి తదుపరి వారి యొక్క గొప్పతనాన్ని, వారి జీవన విధానాన్ని విద్యార్థిని విద్యార్థులందరికి తెలియజేయడం జరిగింది తదనంతరం విద్యార్థినీ విద్యార్థులకు వకృత్వ పోటీలు నిర్వహించి అందులో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను విద్యార్థిని విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జయ కిషోర్, అధ్యాపకులు కృష్ణ, సురేష్, రామాంజనేయులు, శ్రీనివాసులు, పెంచలయ్య, కల్పన, సౌజన్య, సుప్రజ మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొనడం జరిగింది. సమావేశం అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు స్వీట్లు పంచడం జరిగింది.

### తెలుగురయపురం గ్రామంలో

## ఉపాధి హామీ గ్రామసభ.

**కలువాయి మేజర్ న్యూస్ :** మండలంలోని తెలుగు రాయపురం గ్రామపంచాయతీలో శుక్రవారం మహాత్మా గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామసభ జరిగింది. గ్రామసభలో గ్రామపంచాయతీ పరిధిలో చేపట్టనున్న ఉపాధి హామీ పనులను ప్రస్తుతం జరుగుతున్న పనులపై చర్చించారు. రైతులకు గ్రామ ప్రజలకు అవసరమైన ఉపయోగపడే ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాలని గ్రామస్తులు గ్రామసభ దృష్టికి తీసుకుని వచ్చారు. కొత్తగా చేపట్టబోయి పనులను గుర్తిస్తూ గ్రామపంచాయతీ గ్రామ సభ ద్వారా తీర్మానించింది. గ్రామ సభలో ఏపి ఓ మురళిగ్రామపంచాయతీ కార్యదర్శి సుబరాయుడు సచివాలయం సిబ్బంది. అంగన్వాడీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రతాప్ , టీడీపీ నాయకులు మల్లు విజయ్ కుమార్ రెడ్డి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## చేజర్లలో ఉపాధి హామీ గ్రామసభ.



**చేజర్ల, మేజర్ న్యూస్: :** మండల కేంద్రం చేజర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం మహాత్మా గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామసభ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించారు. గ్రామ ఉప సర్పంచ్ ఉడతా పుల్లయ్య అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయ భాస్కర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు రావి పెంచల రెడ్డి, వీర రాఘవరెడ్డి, సోమవరపు హజరత్, లక్ష్మీనరసారెడ్డి, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు గుండాల విజయ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ అనుభవజ్ఞులైన నాయకులు ఆనం రామనారాయణ రెడ్డి మన నియోజకవర్గ ఎమ్మెల్యే కావడం మరియు రాష్ట్రానికి మంత్రి కావడం ఎంతో సంతోషంగా ఉందని మన గ్రామానికి మరియు మండలానికి చేయవలసిన పనులు వాటికి సరిపడా రావలసిన ఆర్థిక వనరులు సమకూర్చాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. మహాత్మా గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీవో వెంకటేశ్వర్లు, ఈసి మరియు టి ఏ ల పనితీరు సరిలేదని గ్రామస్తులు మరియు ప్రజల నుండి మరో మారు వీరిపై ఆరోపణలు వచ్చిన యెడల పై స్థాయి అధికారులకు తెలియజేసి ఇటువంటి అధికారులపై తగు చర్యలు తీసుకుంటామని సభాముఖంగా తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ పరిధిలో చేపట్టనున్న ఉపాధి హామీ పనులను ప్రస్తుతం జరుగుతున్న పనులపై చర్చించారు. గ్రామ ప్రజలకు అవసరమైన పనులను ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాలని గ్రామస్తులు గ్రామసభ దృష్టికి తీసుకుని వచ్చారు. కొత్తగా చేపట్టబోయి పనులను గ్రామపంచాయతీ గ్రామ సభ ద్వారా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఈసీ ఉమా, ఐసిడిఎస్ సూపర్వైజర్ సురేఖ, గ్రామపంచాయతీ కార్యదర్శి రామయ్య సచివాలయ సిబ్బంది బాబు, సుస్మిత మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పేదలకు వరం లాంటిది.

### సర్పంచ్ కనకయ్య.




**ముత్తుకూరు ఆగస్టు 23( మేజర్ న్యూస్) :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేదలకు వరం లాంటిదని నేలటూరు గ్రామ సర్పంచ్ భక్తాని కనకయ్య అన్నారు. శుక్రవారం గ్రామ సచివాలయంలో ఉపాధి హామీ పథకం గ్రామ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి సర్పంచ్ అధ్యక్షత వహించినారు. అనంతరం గ్రామ సచివాలయం డిడిఓ తులసి మాట్లాడారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో చేపట్టవలసిన ఉపాధి హామీ పథకం పనుల గురించి గుర్తించామని అన్నారు. హామీ పథకం కూలీలందరూ పనులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మన గ్రామాల అభివృద్ధి మన చేతుల్లోనే..

### కావలి ఎమ్మెల్యే వెంకటక్రిష్ణారెడ్డి



**బోగోలు, మేజర్‌న్యూస్ :** మన గ్రామాల అభివృద్ధి ఇప్పుడు మన చేతుల్లోనే ఉందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం బోగోలు మండలం జువ్వలదిన్నెలో నిర్వహించిన గ్రామ సభల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో నమోదు చేసుకున్న ప్రతి కుటుంబానికి ఒక ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పని ద్వారా 100 రోజుల వేతన ఉపాధి చూపించబడుతుందని, గ్రామంలోని ప్రతి ఒక్కరికి జాబ్‌కార్డు అందేలా చూస్తామని తెలిపారు. పని కోరిన 15 రోజుల్లోనే పని పొందే హక్కు కల్పిస్తున్నామని, కోరిన 15 రోజుల్లోపు పని కల్పించనట్లయితే పని కోరిన తేదీ నుంచి నిరుద్యోగ భృతి పొందే హక్కు కల్పిస్తున్నామని తెలిపారు. గ్రామంలో ఉన్న సమస్యలను, గ్రామస్తుల అభిప్రాయాలను తీసుకొని, గ్రామస్తుల భాగస్వామ్యంతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతున్నామని, వీటిని ఈ గ్రామ సభలో ఆమోదించబోతున్నామని తెలిపారు. ప్రతి ఒక్క పనిని పరిగణన లోకి తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ అనుబంధ పనులు, నీటి సంరక్షణ పనులు మౌలిక సదుపాయాల కల్పన పనులు వ్యక్తిగత లబ్ధినిచ్చే పనులు ఇలా నాలుగు రకాలుగా పనులను విభజించడం జరిగిందని తెలిపారు. స్వర్ణ గ్రామపంచాయతీ అమలులో భాగంగా గ్రామసభలను నిర్వహించుకుంటున్నామని గృహ అవసరాల కల్పనలో భాగంగా విద్యుత్ కనెక్షన్, కుళాయి ఏర్పాటు, మరుగుదొడ్డి సదుపాయం, ఎల్ పిజి గ్యాస్ సదుపాయాలను గ్రామ పంచాయతీలోని అన్ని కుటుంబాలకు అందించబోతున్నామన్నారు. సాధారణ సదుపాయాల మెరుగుదల లో భాగంగా నీటి సరఫరా పథకం, డ్రైనేజీ సదుపాయం, ద్రవ్య వ్యర్థాల నిర్వహణ, వీధి దీపాలు, సిమెంటు రోడ్లు, ఘన వ్యర్థాల నిర్వహణ వంటి సేవలను అందించబోతున్నామన్నారు. మెరుగైన అనుసంధాన రోడ్లలో భాగంగా ప్రతి గ్రామం నుంచి మార్కెట్, పట్టణాలకు వెళ్లేందుకు గ్రామ పంచాయతీ నుండి లింక్ రోడ్లు నిర్మించబోతున్నామన్నారు. స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా సుస్థిర గ్రామీణ జీవన పరిస్థితులకు అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. నీటి సంరక్షణ పనులు, పండ్లతోటలు, మల్బరీ తోటలను అభివృద్ధి పరచబోతున్నామని, అలాగే పశువుల షెడ్లు నిర్మించబోతున్నామని తెలిపారు. సంవత్సరం రోజులకు సంబంధించి ప్రజల నుండి వినతులు తీసుకొని పనులు పూర్తి చేసే విధంగా మహోత్తర ప్రణాళిక రూపొందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి లోకేష్‌లకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎపిడి మృదుల, మండలాల తహసీల్దార్, ఎంపీడివో, ఏపివో, సంబంధిత అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనహిత వాత్సల్య సంస్థకు 5 లక్షల విరాళం అందించిన వేమిరెడ్డి దంపతులు

- **రూ.5 లక్షల చెక్కును అందించిన వేమిరెడ్డి దంపతులు**
- **గత 36 ఏళ్లుగా సంస్థకు వెన్నుదన్నుగా నిలుస్తూ సహాయ సహకారాలు**



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** టీడీపీ నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోవూరు సిటీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు తమ ఉదారతను మరోసారి చాటుకున్నారు. నిరాధార బాలబాలికలు, వృద్ధులు, నిరుపేదలకు అండదండలు అందించే నెల్లూరులో ఉన్న జన హిత వాత్సల్య సేవా సంస్థకు 5 లక్షల డొనేషన్ అందించి గొప్ప మనసు చాటుకున్నారు. ఈ మేరకు నెల్లూరులోని ఎంపీ నివాసంలో సంస్థ కార్యదర్శి జీవీ సాంబశివరావుకు చెక్కు అందించారు. ఈ సందర్భంగా సంస్థ కార్యదర్శి సాంబశివరావు మాట్లాడుతూ.. గత 36 ఏళ్లుగా వాత్సల్య సేవా సంస్థకు వేమిరెడ్డి దంపతులు ఆర్థిక సహాయం అందిస్తూ అన్ని విధాలా అండదండలు అందిస్తున్నారని చెప్పారు. ఏటా ఆగస్టు నెలలో సంస్థ నిర్వహణ కోసం 5 లక్షలు అందించడం చిన్న విషయం కాదన్నారు. దళిత విద్యార్థులకు వాత్సల్య విద్యా సంస్థ ద్వారా ఉచిత విద్యను అందించడం సంతోషంగా ఉంటుందన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు కేవలం ఆర్థిక సహాయం చేయడమే కాకుండా.. సంస్థలోని నిరాధార బాల బాలికలు, వృద్ధులు, నిరుపేదల బాగోగులు నిరంతరం పర్యవేక్షిస్తుంటారని వివరించారు. మంచినీటి సదుపాయం వంటి ఇతర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులను సంస్థ కార్యదర్శి సాంబశివరావు, గిరి శాలువాతో సత్కరించారు.

## మల్లూరులో రాతి శివలింగంపై దృశ్చర్య

- **పొలాల్లో ఉన్న శివలింగాన్ని పెకలించారు**
- **ఆందోళన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు**
- **హిందూ సంప్రదాయాన్ని తుంగలో తొక్కారని విమర్శలు**
- **పోలీస్ శాఖకు ఫిర్యాదు..**
- **వాస్తవాలు చెప్పిన గ్రామస్తులు**


శిథిలావస్థలో ఆలయం

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని మల్లూరు గ్రామంలో అనాదిగా పురాతన కాలం గా పంట పొలాల్లో ఉన్నటువంటి రాతి శివ లింగంపై కొంతమంది వ్యక్తులు దృశ్చర్యకు పాల్పడ్డారు. దీంతో గ్రామంలో ఆందోళన, భయం వెంటాడుతుంది. చాలా కాలంగా ఉన్న శివలింగాన్ని కొంతమంది స్వార్థపరులు అక్కడి నుంచి పెకలించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ నాయకులు హరిబాబు, రాంబా బులు ఈ విషయాన్ని శుక్రవారం స్థానిక సర్పంచి దువ్వూరు విజయ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. హిందూ సంప్రదాయాన్ని కూడా పట్టించుకోకుండా రాతి శివలింగమును అవమానపరిచారని తెలియజేశారు. గ్రామ సచివాలయం వెనుక ఉన్న పొలాల్లో ఈ శివలింగం ఉంది. కొంతమంది పొలాలు విక్రయాలు చేయడంతో కొనుగోలు చేసిన వారు తమ లేఅవుట్లకు అడ్డుగా శివలింగం ఉంటుందని భావించి ఈ శివలింగాన్ని తీసి పక్కన పెట్టేశారు. ఇలా చేయడం హిందూ సంప్రదాయ విరుద్ధమని గ్రామానికి కూడా మంచిది కాదని గ్రామస్తులు అంటున్నారు. ఈ విషయంలో గ్రామ తలారితో పాటు మరో ఐదు మంది వ్యక్తులు ఉన్నారని గ్రామస్తులు ఆరోపించారు. గతంలో కొంత మంది పక్కనే ఆలయం కూడా నిర్మించినారు. అయితే కొన్ని కారణాల వల్ల అక్కడ పరిస్థితి చేయకపోగా ప్రతిష్ట చేయకపోగా యధాతధంగా ఉండిపోయింది. ఈ శివలింగాన్ని మరో ప్రాంతంలో ప్రతిష్ట చేస్తామని జనాన్ని నమ్మబలికి విరాళాలు వసూలు చేసేందుకు కూడా పన్నాగం పన్నుతూ ఉన్నారని విమర్శలు కూడా ఉన్నాయి. పోలీస్‌శాఖ అధికారులకు గ్రామస్తుల ఫిర్యాదు చేయడంతో సాయంత్రం పోలీస్ శాఖ సిబ్బంది అక్కడికి వచ్చి పరిశీలించారు. వాస్తవ విషయాలు గ్రామస్తులు తెలియజేశారు.


శివలింగం

## ఆదిలక్ష్మి అమ్మవారికి అభిషేకం, పల్లకి సేవ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండపై వేంచేసియున్న శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానంలో మూడవ శ్రావణ శుక్రవారం సందర్భంగా.. శ్రీ ఆదిలక్ష్మి అమ్మవారికి అభిషేకం, పల్లకి సేవ ప్రధాన అర్చకులు భాస్కరాచార్యులు మరియు వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య వైబవంగా జరిగాయి. అమ్మవారి అభిషేకం, పల్లకి సేవలకు ఉభయ కర్తలుగా దేవరపాలెం వాస్తవ్యులు వేమిరెడ్డి హంస కుమార్‌రెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించగా.. పూజా కార్యక్రమాలలో అర్చక, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జనవాణి కార్యక్రమాన్ని ఉపయోగించుకోండి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న జనవాణి కార్యక్రమంలో భాగంగా నెల్లూరు జిల్లాలో నిర్వహించేందుకు జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్ సూచనల మేరకు ఈనెల 24న శనివారం జనసేన పార్టీ నెల్లూరు జిల్లా కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ప్రారంభిస్తున్నట్లు జిల్లా కార్యాలయం నాయకులు తెలిపారు. జిల్లాలోని ప్రజలందరూ ఈ జనవాణి కార్యక్రమంలో వారికి సంబంధించిన సమస్యలను రాతపూర్వకంగా సమర్పించాల్సిందిగా వారు తెలియజేశారు.

## నేడు ఆధ్యాత్మిక సదస్సు

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** సమాజంలో వ్యక్తులు ఆనందంగా జీవించడంలో ఆధ్యాత్మిక పాత్ర అనే విషయంపై నెల్లూరు నగరంలోని పుర మందిర ప్రాంగణంలో శనివారం ఆధ్యాత్మిక సదస్సు నిర్వహిస్తున్నట్టు చేతన సంగీత సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షులు శేషగిరీశం, డాక్టర్ సుబ్రహ్మణ్యంలు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త కర్లపూడి కృష్ణ ఉపన్యాసించనున్నారని, కావున సాహితీవేత్తలు, రచయితలు, కవులు, ఆధ్యాత్మిక భక్తులు, కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు.

## గుంపర్లపాడు హైస్కూల్‌ను తనిఖీ చేసిన డిప్యూటీ డీఈఓ



**అనుమసముద్రం పేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్పేట మండలం గుంపర్లపాడు గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆత్మకూరు డిప్యూటీ డిఈఓ కే.గోపాల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని అన్ని తరగతుల విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల నోటు పుస్తకాలను తనిఖీ చేశారు. పాఠశాలలో ఇటీవల నాటిన మొక్కలను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేసి విద్యాభివృద్ధిపై ఉపాధ్యాయులకు పలు సూచనలు అందజేశారు. ప్రత్యేకంగా 10వ తరగతి విద్యార్థులకు స్టడీ అవర్స్ నిర్వహించి పబ్లిక్ పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై గ్రామసభలు



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** గ్రామాల్లో ఉపాధి పనులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కార్యక్రమాన్ని శుక్రవారం మండలంలోని గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలను నిర్వహించినట్లు ఎంపీడీవో మల్లికార్జున తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మల్లికార్జున మాట్లాడుతూ మండలంలోని 24 పంచాయతీలలో నోడల్ అధికారుల పర్యవేక్షణలో పంచాయతీ సెక్రటరీ సభలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సభలలో కూలీల అర్హతలు, హక్కులపై అవగాహన కల్పించామన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా 2024-25 సంవత్సరానికి సంబంధించి కొత్తగా చేయబోయే పనులకు పనులకు రైతుల నుంచి ఆమోదం తీసుకోవడం జరిగిందన్నారు.

# పెట్రేగిపోతున్న ఇసుక మాఫియా

## ఉదాసీనంగా అధికారులు - నాయకుల అండదండలతో దందా

**అధికారుల మెతక వైఖరి.. స్థానిక నేతల అండదండలు అక్రమ మట్టి ఇసుక వ్యాపారస్తులకు కాసుల వర్షం కురిపిస్తోంది. ఇదేమని ప్రశ్నిస్తే రెవెన్యూ అనుమతులు ఉన్నాయని కాసేపు, నేన ఎమ్మెల్యే మనిషిని అని మోసపు మాటలతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న వైనం.**



*అనంత సాగరం, మేజర్‌న్యూస్ :*

అనంత సాగర మండలంలో అక్రమ ఇసుక, మట్టి తవ్వకాలు రవాణా మూడు పూలు ఆరు కాయలు అన్న చందంగా సాఫీగా సాగిపోతోంది. అందరూ ఆదమరిచి నిదురిపోయే వేళ మాఫియా ముష్కరులు తమ పనిని కానిస్తున్నారు. మండలంలోని పెన్నా తీరా పరివాహక ప్రాంతాల గ్రామ నాయకులతో లోపాయకార ఒప్పందాలు చేసుకుని యదేచ్ఛగా ఇసుక అక్రమ వ్యాపారానికి తెగబడుతున్నారు. ఇక చెరువులు, రెవెన్యూ భూమిలో మట్టి త్రవ్వకాలు అడ్డు అదుపు లేకుండా సాగుతూ పట్టపగలే ట్రాక్టర్లు రహదారులపై దూసుకు వెళ్తున్నాయి. ఇటీవల కొత్తపల్లి, పాతాళపల్లి ఎర్ర చెరువు, పడమటి ఖమ్మంపాడు గ్రామాలలో పగలే మట్టిని రైతు వారి పొలాల కంటూ తరలించారు. పట్టాదారు భూమిలో నుండి మరోచోటకి తరలించాలన్న మైనింగ్, రెవెన్యూ శాఖల నుండి అనుమతులు తప్పనిసరి. అయితే ఆ తరహా అనుమతుల జాడ ఎక్కడా కానరావడం లేదు. ఇక అలాగే ఇసుకను సైతం సోమశిల ప్రాజెక్టు నుండి శంకర నగరం గ్రామం వరకు ఉన్న 20 కిలోమీటర్ల పరిధిలో ఎక్కడపడితే అక్కడ అనధికారిక రహస్య తవ్వకాలు సాగుతున్నాయి. సెబ్, విజిలెన్స్, పోలీసు, రెవెన్యూ అధికారులకు తెలిసినా.. నెలవారి మామూళ్ల మత్తులో జోగుతున్నారన్న విమర్శలు, ఆరోపణలు తీవ్రంగా వినవస్తున్నాయి. అక్రమ రవాణా, తవ్వకాలపై సదరు అధికారులకు సమాచారం ఇవ్వగా.. వారు వచ్చేలోగా కొన్ని నిమిషాల వ్యవధిలోని ఏ ఒక్క వాహనపు ఆనవాళ్లే కనిపించకుండా మాయమవడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదని సర్వత్రా అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఆయా రకాల తవ్వకాలకు అనుమతులు పొందినప్పటికీ ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి పని సాగాలి. అయితే చట్టాలకు విరుద్ధంగా భూగర్భ జలాలు అడుగంటేలా పెద్ద పెద్ద గోతులు, బావులు తరహాలో ఇష్టారాజ్య తవ్వకాలు కొనసాగుతూ.. వ్యవసాయ బోర్లకు నీరు అందని దుస్థితి ఏర్పడింది. ఇకనైనా అధికారులు నిర్లక్ష్యాన్ని, ఉదాసీనతను విడనాడి అక్రమ దోపిడీదారులపై కొరడా ఝులిపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### హెూరా హెూరీగా

# వెటరన్ క్రికెట్ పోటీలు




**నెల్లూరు విద్య, మేజర్‌న్యూస్ :** వెటర్న్ క్రికెటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రారంభమైన రాష్ట్రస్థాయి తాటిపర్తి సునీల్ కుమార్ స్మారక మెమోరియల్ క్రికెట్ పోటీలో రెండవ రోజు హెూరాహెూరీగా జట్లు తలపడ్డాయి. శుక్రవారం ఉదయం మొదటి మ్యాచ్‌లో గుంటూరు వర్సెస్ కడప మధ్య జరిగిన మ్యాచ్‌లో తొలుత టాస్ గెలిచిన కడప జట్టు బ్యాటింగ్ ఎంచుకొని నిర్ణీత 20 ఓవర్లకు 150 పరుగులు చేసింది. తదుపరి గుంటూరు జట్టు 151 పరుగులను, 14.5 ఓవర్లలో పూర్తిచేసి విజేతగా నిలిచింది. గుంటూరు జుట్టులో వెటర్న్ క్రీడాకారుడు ఎస్ఎస్ భరత్ 28 బంతులలో 74 పరుగులు సాధించి మ్యాన్ ఆఫ ద మ్యాచ్‌గా నిలిచాడు. తదుపరి మధ్యాహ్నం జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ వర్సెస్ విజయవాడ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో విజయవాడ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకొని నిర్ణీత 20 ఓవర్లలో 185 పరుగులు సాధించారు. తదుపరి బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ జట్టు 17.1 ఓవర్లలో లక్ష్యాన్ని చేరించి అందులోని క్రీడాకారుడు ఎస్ఆర్ సమీర్ 55 బంతులకు 114 పరుగులు సాధించి నాటౌట్‌గా నిలిచాడు. మ్యాన్ ఆఫ ద మ్యాచ్ గెలుచుకున్నాడు. కార్యక్రమంలో భరత్ కుమార్ రెడ్డి,హరికృష్ణ, మోహన్, బాలు, ఎంపైర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానంలో కుంకుమార్చన

నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ : నగరంలోని దర్గామిట్టలో వెలసిన శ్రీరాజరాజేశ్వరి దేవస్థానంలో మూడవ శ్రావణ శుక్రవారం సామూహిక కుంకుమార్చన అత్యం వైభవంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకుడు రఘురాంశర్మ, వేద పారాయణదారుడు రామకృష్ణ శర్మ, అర్చక స్వాములచే అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయం ముఖ్య కార్యనిర్వాహణ అధికారి వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో రూ.కోట్ల అవినీతి

## రైతుల సంక్షేమంలో రాజీ పడే ప్రసక్తే లేదు
## సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** వైసీపీ ఐదేళ్ల పాలనలో పనులు చేయకుండానే, చేసినట్లు చూపించి రూ.కోట్లు అవినీతికి పాల్పడారని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అయ్యగారిపాలెం గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం సంబంధించి గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో ప్రజాధనం దుర్వినియోగమైందన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఏ గ్రామంలోకి వెళ్లినా భూ కబ్జాలు, కుంభకోణాల వల్ల ప్రజలు నష్టపోయినట్లు అర్జీలు వస్తున్నాయన్నారు. మదనపల్లిలో జరిగినట్లు సర్వేపల్లిలో భూ కుంభకోణం జరిగిందన్నారు. మాజీ మంత్రి స్వగ్రామమైన తోడేరు, మరుపూరులో భూ అక్రమాలను త్వరలోనే బయట పెట్టుతామన్నారు. జిల్లా హౌసింగ్ డిపార్ట్మెంట్‌పై, భూ పంపిణీపై విజిలెన్స్ వేయించామన్నారు. విరువూరు గ్రామంలో కాలువ పూడిక పేరుతో ఎన్ఆర్ఈజీఎస్‌లో 54 లక్షలు డ్రా చేసారని, ఒక పని కూడా చేయలేదన్నారు. రైతుల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. మాజీ మంత్రి కాకాణి నకిలీ మద్యం కేసుల్లో అమాయకుల ప్రాణాలు పొట్టన పెట్టుకొని ఇప్పుడు తనను ప్రెస్ మీట్‌లు పెట్టి ఇష్టమొచ్చినట్లు తిడుతున్నారన్నారు. అయ్యగారు పాలెం స్మశానానికి దారి, అయ్యగారి పాలెం చెరువుకు నీరు వచ్చేలాగా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ఏడాది రాష్ట్రంలో జాతీయ ఉపాధి హామీ పథకం పనుల కోసం ప్రభుత్వం సుమారు రూ.4500 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు. గ్రామాల్లో ప్రజారంజిక పాలన మొదలైందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో నగేష్ కుమారి, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, గ్రామ సర్పంచ్ కండె వసంతమ్మ, కండె నరసయ్య పిపిఎన్ ప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి

- గత ఐదేళ్లుగా వైసీపీ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి లేదు
- సీఎం, డిప్యూటీ సీఎంల సహకారంతో గ్రామాలకు పూర్వ వైభవం
- గ్రామ సభలను సద్వినియోగం చేసుకోండి
- నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** గ్రామాలు బాగు పడితేనే రాష్ట్రం, దేశం బాగుంటాయని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నెల్లూరు రూరల్ పరిధిలోని కాకుపల్లి బిట్-1 పంచాయతీలో జరిగిన గ్రామసభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా సభా ప్రాంగణానికి చేరుకున్న ఎంపీకి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామ సభలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి , డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్‌తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాలను అభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం, గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి పవన్ కల్యాణ్ కృషి చేస్తున్నారన్నారు. గ్రామాల్లో అవసరమైన మౌలిక వసతులు, సదుపాయాల కల్పన కోసం గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 13,326 గ్రామ పంచాయతీల్లో ఈ రోజు గ్రామ సభలు జరుగుతుండటం ఒక చరిత్ర అని వ్యాఖ్యానించారు. గత ఐదేళ్ల వైసీపీ పరిపాలనలో గ్రామాల అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. సర్పంచులు, వార్డు మెంబర్లు ఒక్క పని కూడా చేయడానికి వీలు లేకుండా పోయిందన్నారు. కనీసం రోడ్లు, లైట్లు వేసుకోవడానికి కూడా నిధులు ఇవ్వలేదని విమర్శించారు. పంచాయతీలకు కేంద్రం ఇచ్చిన నిధులను కూడా పక్కదారి పట్టించిందని చెప్పారు. గ్రామాల అభివృద్ధి కోసం కేంద్ర, ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించి ఈ సభలను ఏర్పాటు చేశాయన్నారు. స్థానికంగా గ్రామాలకు ఏ అవసరాలు ఉన్నాయో ఈ గ్రామసభల ద్వారా గుర్తించి వాటిని ఆమోదించుకోవాలని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేని కారణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రంతో ఉన్న సన్నిహిత సంబంధాలతో నిధులను సాధించేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఉపాధి హామీ పథకం కింద గ్రామంలో ఏఏ పనులు చేశారు...ఇంకా ఏం చేయాలి వంటివి ఈ సభల ద్వారా ప్రజల ముందుకు వస్తాయన్నారు. కాబట్టి ఈ గ్రామ సభలను సద్వినియోగం చేసుకుని గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని కోరారు. టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో గ్రామాలకు దుస్థితి ఏర్పడిందన్నారు. గ్రామాలకు ఇచ్చిన నిధులను కూడా వెనక్కి లాక్కొని నిధులను మళ్ళించార న్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామాలలో రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, కాలువలు ఇతర మౌలిక వసతులపై ప్రధానంగా దృష్టి పెట్టిందన్నారు. అనంతరం గ్రామానికి సంబంధించి పలు అంశాలను ఆమోదించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి కాకుపల్లి సుభాషిని, ఎంపీడీవో వీ.శైలేంద్ర కుమార్, ఉప్పల ఈశ్వరయ్య, కుడుముల నాగేశ్వరరావు గౌడ్, కాకుపల్లి శివ, పంచాయతీ కార్యదర్శి పి.అపర్ణ తదితరులు పాల్గొన్నారు.